ఆకాశవాణిహైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 09-08-2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1 గ్రామ పంచాయతీలమొదలు రాష్ట్ర సచివాలయం వరకు అన్ని ప్రభుత్వ కార్యాయాలపై సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.

2. ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారంలో బీఆర్ఎస్ , కాంగ్రెస్పార్టీలకు లోపాయికార ఒప్పందం కుదిరినందునే రాష్ట్ర ప్రభుత్వం విచారణ పేరుతోకాలయాపన చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు.

3. అన్నాచెల్లెళ్లఅనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పౌర్ణమి పర్వదినాన్నిఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగాజరుపుకుంటున్నారు.

4. రాష్ట్రంలోరాబోయే నాలుగు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనిహైదరాబాద్ వాతావరణ కేంద్రం పసుపు రంగు హెచ్చరిక జారీ చేసింది.

**<u>సౌర విద్యుత్-భట్టి</u>**

రాష్ట్రంలో సౌర విద్యుత్‌ను భారీగాఉత్పత్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన ట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈరోజు హైదరాబాద్ లోని సచివాలయంలో ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో 'ఇందిరా సౌర గిరిజన వికాసం' పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో అన్ని

ప్రభుత్వ కార్యాలయాలపై , గ్రామ పంచాయతీల నుంచి సచివాలయం వరకు సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీని కోసం అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు , పార్కింగ్, క్యాంటీన్ల ప్రణాళికలను పంపాలని ఆదేశించారు. అంతే కాకుండా, ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు , ఉన్నత విద్యాసంస్థల భవనాలపై కూడా సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు సూచించారు.

(పీఎన్)

**బండి సంజయ్**

ఫోన్ ట్యాపింగ్ కేసులో రాష్ట్ర ప్రభుత్వం విచారణ పేరుతో కాలయాపన చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలకు లోపాయికార ఒప్పందం కుదిరిందన్నారు. గత ప్రభుత్వ హయంలో విద్యు త్ కొ నుగోళ్లలో అక్రమాల విషయంలో ఏర్పాటు చేసిన కమిషన్ ఇచ్చిన నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈరోజు కరీంనగర్ లో తన నివాసంలో మంత్రి విలేకరులతో మాట్లాడుతూ... ఈ కేసులో నిందితుడు రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత చంద్రశేఖర్ రావు పేరును ప్రస్తావించారని అన్నారు. తనతో పాటు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని , తమను మావోయిస్టు సానుభూతిపరులుగా చిత్రించి పోలీసులకు తమ నంబర్లను ఇచ్చారని ఆయన ఆరోపించారు.

(డెస్క్)

**రాఖీ-లీడ్**

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. అక్కాచెల్లెల్లు తమ సోదరులకు రాఖీలు కడుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మహిళలందరికీ రాఖీ

పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా భవన్ లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క రాఖీ కట్టారు.

రాఖీ-జిల్లాలు

రాఖీ పౌర్ణమి పండగ సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే , జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు ఎమ్మెల్సీ దండే విటల్ లు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పండగ నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ మహిళల రద్దీతో కిక్కిరిసి పోయింది. బస్సులను రోజువారి కంటే అదనపు ట్రిప్పులు ఏర్పాటు చేసినట్టు డిపో మేనేజర్ రాజశేఖ ర్ తె లిపారు. సిరిసిల్ల జిల్లా కలెక్ట ర్ సం దీప్ కుమార్ ఝా , ఎస్పీ మహేష్ బీ గీతే , సిరిసిల్ల, వేములవాడ ఎమ్మెల్యేలు తారక రామారావు , అది శ్రీనివాస్ లుశుభాకాంక్షలు తెలిపారు. సూచించారు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ప్రజలు రాఖీ పండుగఘనంగా జరుపుకుంటున్నారు. నల్లగొండ జిల్లాలో విశ్వహిందూ పరిషత్ , హిందూ వాహిని, ఆరెస్సెస్ వంటి సంస్థల ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించి రాఖీ పౌర్ణమి సందేశాన్ని ఇచ్చారు.

(ఆసిఫాబాద్/సిరిసిల్ల/ నల్లగొండ)

<u>జగిత్యాల-రాఖీ</u>

రాఖీ పౌర్ణమి నేపథ్యంలో జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రాలైన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం , ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాలు భక్తులతో కిటకిట లాడుతున్నాయి. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్షా బంధన్ వేడుకల్లో పాల్గొన్నారు. పలువురు మహిళలు మంత్రికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

(జగిత్యాలజిల్లా పీటీసీ)

**ప్రపంచ ఆదివాసి దినోత్సవం**

అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పలు జిల్లాల్లో ఆదివాసీలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంచిర్యాల , నిర్మల్, రాజన్న సిరిసిల్ల , కొమురం భీం ఆసిఫాబా ద్ జి ల్లాల్లో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా జెండాలు ఎగురవేసి , ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల నాయకులు పోడు భూముల హక్కుల కోసం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోడు వ్యవసాయం చేస్తున్న ఆదివాసీలకు భూమి పట్టాలు ఇవ్వాలని, జీవో 49ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధికారుల వేధింపులు , అటవీ శాఖ అధికారుల ఆంక్షలు, వేధింపులను ఆపాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో తమ పాత్రను గుర్తించి, ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , పలువురు మంత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

(పీటీసీ - మంచిర్యాల, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, ఆసిఫాబాద్)

**క్విట్ ఇండియా-గాంధీ భవన్**

స్వాతంత్ర్య పోరాటంలో క్విట్ ఇండియా ఉద్యమం కీలకమైందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా గాంధీభవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ చరిత్రను తుడిచేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ దేశ రక్షణ కోసం పనిచేస్తోందన్నారు.

(డెస్క్)

**కిషన్ రెడ్డి**

క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని , వలస పాలనకువ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులందరికీ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రికిషన్ రెడ్డి నివాళులర్పించారు. ఈ ఉద్యమం భారతదేశ స్ఫూర్తిని ఇప్పటికీ ప్రభావితం చేస్తోందని ఆయన ఎక్స్ లో ఒక పోస్ట్ చేశారు.

(డెస్క్)

ఆర్టీసీ ప్రత్యేక బస్సుల చార్జీలు

రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా ప్రయాణికుల సౌకర్యార్థం టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ఈ ప్రత్యేక బస్సుల్లో ఈనెల 11వ తేదీ వరకు టికెట్ ధరలు ఒకటిన్నర రెట్లు పెరిగాయని, సాధారణ బస్సుల్లో మాత్రం యధావిధిగా చార్జీలు ఉంటాయని సంస్థ తెలిపింది. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్న మార్గాల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయి.

(పీఎన్)

**మహబూబాబాద్-ఆయిల్ ఫామ్**

మహబూబాబాద్ జిల్లా రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మరియన్న పిలుపునిచ్చారు. ఆయి ల్ ఫామ్ సాగును ప్రోత్సహించడానికి, ప్రభుత్వం ప్రతి ఎకరానికి మొక్కలు, బిందు సేద్య పరికరాల కోసం 51 వేల రూపాయల సబ్సిడీ ఇస్తోందన్నారు. రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాశవాణితో చెప్పారు.

(సౌండ్ బైట్ మహబూబాబాద్ జిల్లా ఉద్యానవనశాఖ మరియన్న )

పిటిసి, మహబూబాబాద్

**ఇందిరమ్మ ఇండ్లకు ఆధార్‌తో చెల్లింపులు**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపు ప్రక్రియను సులభతరం చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై చెల్లింపులన్నీ బ్యాంకు ఖాతా వివరాలతో సంబంధం లేకుండా, నేరుగా ఆధార్ ఆధారిత చెల్లింపు వ్యవస్థ ద్వారానే జరుగుతాయని హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతం ఒక ప్రకటనలో తెలిపారు.

(పీఎన్)

<u>**వాతావరణం**</u>

రాష్ట్రంలో రాబోయే నాలుగు రోజుల పాటు పలుజిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రంతెలిపింది. ఈరోజు నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పసుపు రంగు హెచ్చరికజారీ చేసింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఉరుములు , మెరుపులతో పాటు ఈదురు గాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందనితెలిపింది. రేపు ఆదిలాబాద్ , కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాలలో రేపు అక్కడక్కడ భారీ వర్షాలు కురవచ్చని చెబుతూ పసుపు రంగు హెచ్చరికజారీ చేసింది.

(డెస్క్)

<u>**సీఎం-వర్షాలు రివ్యూ**</u>

ఇదిలా ఉండగా వర్షాల వల్ల హైదరాబాద్ నగరంలోతలెత్తుతున్న ట్రాఫిక్ స్తంభన , లోతట్టు ప్రాంతాల ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపి తాగునీరు , డ్రైనేజీలు, ట్రాఫిక్ వ్యవస్థలను ఆధునీకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నగరంలోని వ్యవస్థలన్నింటినీ ప్రక్షాళన చేసి , రాబోయే వందేళ్ల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా కొత్త ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

(డెస్క్)

**వరంగల్-వర్షాలు**

వరంగల్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. అత్యవసర సహాయం కోసం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ప్రజలు ఉచిత నంబర్ 1800 425 3424 లేదా మొబైల్ నంబర్ 9154252936ను సంప్రదించవచ్చని తెలిపారు.

(పీటీసీ,వరంగల్)

**ఆసిఫాబాద్-ఎస్పీ**

వినాయక చవితి , మిలాద్-ఉన్-నబీ పండుగల నేపథ్యంలో సామాజిక మాధ్యమాల్లో మతపరమైన సామరస్యాన్ని దెబ్బతీసే విధంగా రెచ్చగొట్టే పోస్టులు పెట్టే పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ హెచ్చరించారు. ప్రజలు పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని, అభ్యంతరకర పోస్టులు కనిపిస్తే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ 8712670551 లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు.

(పీటీసీ, ఆసిఫాబాద్)

**వర్షాలు-నల్లగొండ కలెక్టర్ సమీక్ష**

నల్లగొండ జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నీటి పారుదల శాఖ అధికారులను అప్రమత్తం చేశారు. భారీ వర్షాలు సంభవిస్తే , సాగునీటిని నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని ఎస్కేప్ ఛానెల్స్‌ను పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో నీటి ప్రవాహాన్ని నియంత్రించి, తక్షణమే

ఎస్కేప్ ఛానెల్స్ ద్వారా ప్రవాహాన్ని నదుల్లోకి మళ్లించాలనిఅధికారులను ఆదేశించారు.
(పీటీసీ, నల్లగొండ)